BHARATH SAMACHAR DIGITAL

28, డిసెంబర్ 2025, ఆదివారం | భారత్ సమాచార్

# ప్రభాస్‌తో ఇబ్బందిపడ్డా..



**భారత్ సమాచార్, వెబ్‌డెస్క్**: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ (Prabhas) నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘ది రాజాసాబ్’. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రొమాంటిక్ హారర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్ నిధి అగర్వాల్ (Nidhhi Agarwal) ‘ది రాజాసాబ్’ షూటింగ్ విశేషాలను ప్రేక్షకులతో పంచుకుంది. ‘హరి హర వీర మల్లు’ తర్వాత నా కెరీర్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.

ఆ సినిమా తర్వాత మూడు తెలుగు చిత్రాలకు సైన్ చేశా. అందులో ‘ది రాజాసాబ్’ నాకు స్పెషల్ ప్రాజెక్ట్ , ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్‌తో పనిచేయడం నా కెరీర్‌లో ఓ మైలురాయి. అయితే కొన్ని సన్నివేశాల్లో ఆయనతో కలిసి నటించడం కొద్దిగా ఇబ్బందిగా అనిపిం చింది. ప్రభాస్ ఎత్తు, స్క్రీన్ ప్రెజెన్స్ వల్ల నేను కొంచెం టెన్షన్ ఫీలయ్యా, షూటింగ్ సమయంలో పూర్తిగా స్వతంత్రంగా ఉండాలని భావిస్త, ఉదయం బ్రే క్ఫాస్ట్ నుంచి రాత్రి డిన్నర్ వరకు స్వయంగా వండుకుని తింట.. విరామ సమయంలో కుటుంబంతో గడపడానికి ఇష్టపడతా అంటూ చెప్పు కొచ్చింది.

మరిన్ని కథనాలు:

Mass Song Promo: ‘ఆర్ యూ రెడీ’ అంటున్న చిరు.. వెంకీ

© 2025 Bharath Samachar 